నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 11 జూన్ 2024 10పేజీలు



# వ్యాధుల కాలం.. అప్రమత్తతే కీలకం

- పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి
- సహాయ బృందాల ఏర్పాటు
- 12 నుంచి అవగాహన కార్యక్రమాలు



సూర్య కాల్వ శ్రీరాంపూర్

వానకాలం వచ్చిందంటే చాలు అంటు వ్యాధులు ప్రబలుతుంటాయి. పరిసరాల అపరిశుభ్రతతో పాటు మురుగు కాలువలు శుభ్రం చేయక పోవడంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది మలేరియా, డెంగీ, టైఫాయిడ్ తదితర వ్యాధుల కు కారణం అవుతుంటాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమయింది. సరిపడా మందులను ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచడంతోపాటు ప్రజలకు ఈ నెల 12 నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నారు. 2లో



## లారీ బైక్ ఢీ ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి 2లో

సూర్య శంకరపట్నం







## అధికారులు అప్రమత్తంగా ఉండాలి..



సూర్య కరీంనగర్ ప్రతినిధి

వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర (మిగతా 2లో)



- స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి
- వర్షాకాలంలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి
- వ్యాధుల నియంత్రణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి
- స్వశక్తి మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రత్యేక చర్యలు
- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

## హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు హోం శాఖ సహాయ మంత్రిగా ప్రభుత్వం నియమించింది.



పాఠశాలల పునః ప్రారంభానికి

## సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష 2లో

సూర్య జగిత్యాల ప్రతినిధి




## పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి...

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య సిరిసిల్ల టౌన్ 2లో



# వ్యాధుల కాలం.. అప్రమత్తతే కీలకం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీ లతోపాటు జిల్లాలో మొత్తం 266 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామాల్లో సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. కొన్ని రోజులుగా పార్లమెంటు ఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులు గ్రామాల్లో పారిశుద్ధ నిర్వహణను అంతగా పట్టించుకోలేదు. కొన్ని గ్రామాల్లో అయితే అసలు పారిశుధ్యం పై పట్టింలేదు.కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు వృద్ధి చెంది ప్రజలను కు. జనాలు రోగాల బారిన పడుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**- మారుమూల గ్రామాలపై ప్రత్యేక దృష్టి.**

మారుమూల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. ఇలాంటి గ్రామాలను గుర్తించిన వైద్యాధికారులు అక్కడి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తున్నారు. మలేరియా నిర్మూలనలో భాగంగా ఇంట్లోని వారందరి రక్త నమూనాలు సేకరిస్తున్నారు. అధిక వర్షాల కారణంగా గర్భిణులు ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు.



వైద్యుల సూచన మేరకు గర్భిణీలు ముందస్తుగా ఆస్పత్రుల్లో చేరాలని అధికారులు సూచిస్తున్నారు. మారుమూల మండలాల తోపాటు గ్రామాల్లో వ్యాధులు అధికంగా ప్రభలే అవకాశం ఉండడంతో వైద్యశాఖ ప్రత్యేక దృష్టి సారించింది.అయితే వైద్యుల, అధికారుల హడావుడి కాకుండా, అవగాహన కార్యక్రమాల తో సరిపెట్టుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరుతున్నారు.

**వారానికి రెండు రోజులు డ్రై డేస్.**

వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది అనేక రోగాలకు కారణం అవుతాయి. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు వారంలో రెండు రోజులు మంగళ వారం, శుక్రవారం డ్రై డేస్ లు గా పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇంటింటికి గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ ,పారిశుధ్య సిబ్బంది వెళ్లి నీటి నిల్వ వల్ల దోమలు ఏ విధంగా వృద్ధి చెందుతాయని అంశంపై అవగాహన కల్పిస్తారు. వర్షాలు ప్రారంభమైన వెంటనే దోమల నివారణకు గ్రామాల్లో బ్రిడింగ్ చేకర్స్ ను ఆరు నెలల కాలానికి ఒప్పంద ప్రాతిపదికన నియమిచ్చుకుంటారు.

**- పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేందుకు.**

వర్షాకాలంలో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది చిన్నపాటి వర్షాలకే వీధులు చెరువులను తలపిస్తాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతాయి మురుగునీరు, వ్యర్థాలు ఇళ్లల్లోకి చేరటంతో వ్యాధులు సోకుతాయి. వానకాలం ముగిసే వరకు గ్రామాలు పట్టణాల్లో పారిశుద్ధ్యం మురుగునీటి నిర్వహణపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులు స్థానిక అధికారులకు సూచిస్తున్నారు. అయితే స్థానిక



అధికారులకు సూచించడమే కాకుండా గ్రామాల్లో పర్యటించి పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- మందుల కొరత లేకుండా.**

వర్షాకాలంలో ప్రధానంగా జలుబు, దగ్గు ,జ్వరము వంటివి అధికంగా సోకుతాయి. రోగులు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే మందులు అందుబాటులో ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బోదకాలు, మలేరియా, డెంగి తదితర వ్యాధులు వర్షాకాలంలో ప్రబలుతుంటాయి. సంబంధిత వైద్యులు సర్కార్ దవాఖానాల్లో అందుబాటులో ఉండాలని చెబుతూనే వీటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కీటకాలు, పాము కాటుకు గురవుతుంటారు. ఆయా చికిత్సలకు కావలసిన ఔషధాలను వైద్య ఆరోగ్యశాఖ సమకూర్చు కుంటుంది. జిల్లాలో ఎక్కడైనా ఆందోళనకర స్థితిలో సీజనల్ వ్యాధులు నమోదైతే వెంటనే అక్కడికి వెళ్లి వైద్య శిబిరాలు నిర్వహించేలా బృందాలను నియమించారు. అక్కడే వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు. ఆస్పత్రుల్లో సకాలంలో వైద్యులు, సిబ్బంది విధుల్లో చేరి ప్రజలకు సేవలు అందించే విధంగా ఉన్నతాధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

***(మొదటి పేజి తరువాయి)***

పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ సీతక్క ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యాధులను నియంత్రణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో మంచినీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను తరచూ శు భ్రపర చాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశు ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలని పేర్కొన్నారు. డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా వెంట వెంటనే షిల్ట్ తొలగించాలని, ఈ మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నల్లాల వద్ద, బోర్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. దోమల నియంత్రణకు కృషి చేయాలని, విష జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి ట్యాంకుల్లో ఎప్పటి కప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కోటిమంది స్వశక్తి మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందుకోసమే స్కూల్ యూనిఫామ్స్ తయారీ బాధ్యతను మహిళలకు అప్పగించామని చెప్పారు. గ్రామం, మండలం, జిల్లా నీ సొంత గ్రామాలుగా భావించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పురాతన ఇండ్లను గుర్తించాలని, ఎలాంటి నష్టం కలూగకుండా చూడాలని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## పకడ్బందీ ఏర్పాట్లు..

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమా లను మంత్రి సీతక్కకు వివరించారు. జిల్లాలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టామని, దోమల నివారణకు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయిస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు కలుషితం కాకుండా మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయిస్తున్నామని వివరించారు. వ్యాధుల ప్రబలకుండా వైద్య శాఖ అధికారులతో కలిసి ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విష జ్వరాలు, డెంగీ ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డ్రైనేజీల్లో షిల్ట్ తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. స్కూల్ యూనిఫామ్స్ 96 శాతం పూర్తయ్యాయని, మంగళవారం వరకు సిద్ధం చేసి ఉంచుతామని వివరించారు. స్వశక్తి మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పథకం అమలు తీరుపై సర్వే వేగవంతంగా చేపడుతు న్నామని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో ఎక్కడ ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ శ్రీనివాస్, డీపీఓ రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పునః ప్రారంభానికి సిద్ధం చేయండి

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

పాఠశాలలు పునః ప్రారంభం కానున్న దృష్ట్యా తరగతి గదులు శుభ్ర పరచడం, మౌలిక సదుపాయాలు కల్పించడం జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం %×ఙూజ% సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం పాఠశాలల పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు కల్పించడం, పాఠ్య , నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరగాలని అన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో కూడా అన్ని శుభ్రం చేయించాలని, గత సంవత్సరం పాఠశాలలు ముగింపు సమయంలో మిగిలి పోయిన బియ్యం, తదితర సామాగ్రి ఈ సంవత్సరం వాడకుండా కొత్తగా ఇండెంటు సమర్పించి సరుకులు తాసుకోవాలనీ ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, తదితర విద్యా సంస్థల జిల్లా అధికారులకు సూచించారు. పాఠశాలలు, విద్యాసంస్థలు, వసతి గృహాలు లో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ముందస్తు సరుకు తీసుకునే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఆయా మండలాల వారీగా, పాఠశాలల వారీగా పాఠశాలలు ప్రారంభ నాటికి పంపించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశిం చారు. మండల ప్రత్యేక అధికారులు వారి మండలాల్లో పర్యటించి పాఠశాలల పునః ప్రారంభం సమయంలో పాఠశాలలను తనిఖీ చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమాలను పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా మిషన్ భగీరథ సర్వే పనులను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో దశల వారీగా ప్లాస్టిక్ నిషేధం చేయాలని, కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు లో సింగిల్ ప్లాస్టిక్ నిర్మూలించాలని, గ్రామాలు, పట్టణాల్లోనీ స్వయం సహాయక బృందాలకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అందులో భాగంగా %×ఙూజ% లో ప్లాస్టిక్ బాటిల్స్ కు బదులు స్టీల్ వాటర్ బాటిల్స్ వాడాలని, ప్రతీ శాఖ కార్యాలయంలో ఇకముందు ప్లాస్టిక్ వాడకుండా పర్యవేక్షించాలని తెలిపారు. వానాకాలం సీజన్ సమయంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మండల ప్రత్యేక అధికారులు వారి పర్యటనలో ఎరువుల దుకా ణాలను పరిశీలించాలని అన్నారు. కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దివాకర, పి.రాంబాబు, ఆర్డీఓ లు పి. మధుసూదన్, శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ బైక్ డి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండల కేశపట్నం గ్రామ శివారులో గల శ్రీరామ రైస్ మిల్ ఎదురుగా ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తగట్టు గ్రామానికి చెందిన పిట్టల మహేష్ (19) నర్సింగ్ రోజ్ అరవింద్ చారి (20) కొత్త గట్టు గ్రామానికి చెందిన ఆర్ వన్ ఫైవ్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కొత్తగట్టు నుంచి శంకరపట్నం వైపు వెళ్తుండగా కరీంనగర్ నుంచి హుజురాబాద్ వైపు వెళ్తున్న లారీ వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమా దంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు.

## పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి...

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పి.గౌతమి, ఖీమ్యా నాయక్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు సఫలీ కృతులయ్యారని కలెక్టర్ అభినందించారు. పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని,పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ అన్నారు. ప్రజావాణికి వచ్చి దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంతో పని చేయాలని,సమస్యను పరిష్కరించే దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో అది కంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు ,పెన్షన్ల మంజూరు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరిం చేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మన జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54 దరఖాస్తులు,ఉపాధి కల్పనకు సంబంధించి 11 దరఖాస్తులు,వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 121 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని అన్నారు.వర్షాకాలం రానున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధులను నియంత్రణకు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో నీటి నిల్వ ఉండకుండా పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా,మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ప్రతి ఫ్రైడే నిర్వహించాలని,నీటి నిల్వలను తొలగించి, ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్.డి.ఓ.లు రమేష్, రాజేశ్వర్, జిల్లా, మండల స్థాయి అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని ఇందిరా చౌక్ లో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాని జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ హాజరై పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచడం జరిగింది. రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా వద్ద 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలబద్రి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయడం జరిగింది. కరీంనగర్ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షాహిద్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ మైనారిటీస్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎప్పుడూ కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అటువైద్య వృత్తి తో పాటు ఇటు రాజకీయపరమైన అంశాలలో ఎంతో అనుభవం కలిగినటువంటి కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజాసేవ చేసేందుకు పూర్తి అర్హతలు ఉన్న వ్యక్తిగా ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొంది నేడు ఎమ్మెల్యేగా పుట్టినరోజు జరుపుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారు మునుముందు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, రాష్ట్ర మంత్రిగా పదవి చేపట్టాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు మడుపు మోహన్, పడిశెట్టి భూపయ్య, అహమ్మద్ అలీ, బొబ్బిలి విక్టర్, రామిరెడ్డి రాజిరెడ్డి, ములకల ప్రవీణ్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, ముద్దం తిరుపతి గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, వెన్నం రజిత, కుంభాల రాజ్ కుమార్, సిరికొండ శివప్రసాద్, శవనాజ్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీరామ్, బత్తుల రాజకుమార్, చింతల కిషన్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**సూర్య మానకొండూర్**



డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనస భ్యులు డా. కవ్వంపల్లి సత్య నారాయణ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో మానకొండూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వ హించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పూల బుక్కెలు శాలువతో ఘనంగా సత్కరించి కేక్ కోపించి.ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజలు, నాయకులు తనపై చూపిస్తొ ప్రేమ అభిమానం ఇలానే ఎల్లప్పుడు ఉండాన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ వేడుకల్లో మండల నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చదువుతో పాటు కరాటే నేర్చుకోవాలి

**సూర్య తిమ్మాపూర్**



విద్యార్థులకు విద్యతో పాటుగా క్రీడ లు,ఆత్మ రక్షణకు కరాటే లాంటి క్రీడల్లో శిక్షణను ఇచ్చి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మాతంగి శంకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ మండల కేంద్రంలో గత 45 రోజులుగా తన స్వంత ఖర్చులతో స్వచ్ఛందంగా వేసవి ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమాన్ని తన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈమధ్య తరచుగా బాలికలపై మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కరాటే శిక్షణను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలోని సుమారు 60 మంది విద్యార్థులకు 45 రోజులుగా కరాటే శిక్షణను ఇచ్చిన మాస్టర్ ఎలగందుల శ్రీనివాస్ ని అభినందించారు. ఈ పోటీ కాలంలో విద్యార్థులు మొబైల్స్ ,కంప్యూటర్ల కే అంకితమవుతూ అవుట్ డోర్ ఆటలు ఆడడం పూర్తిగా మర్చిపోయారని ఇలా అయితే విద్యార్థుల్లో చురుకుదనం తగ్గిపోయే ప్రమాదం ఉందని, కావున విద్యార్థులు అందరూ క్రీడల్లో పాల్గొని అందరూ ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచించారు తల్లిదండ్రులు విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా చెప్పాలని కోరారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి మరింత ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, కోచ్ ఎలగందుల శ్రీనివాస్,తక్కిటి శ్రీనివాస్ రెడ్డి,మాధన వీరయ్య,కట్ట రాజేశం,దొనపాటి కొమల్ రెడ్డి,మాతంగి హరీష్, బొర్ర శ్రీకాంత్,చెల్పూరి రమేష్, మెడికల్ షాప్ శేఖర్,మాతంగి నారాయణ, మాధన అంజయ్య, మాతంగి సతీష్,కనకం స్వామి,చంటి, పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సుకు బయలుదేరిన

## కరీంనగర్ జిల్లా నాయకత్వం

**సూర్య కరీంనగర్ టౌన్**



గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు అనే అంశం పైన సోమవారం హైదరాబాదు లోని సుందరయ్య కళా నిలయం లో జరుగుతున్న రాష్ట్ర సదస్సుకు కరీంనగర్ జిల్లా నుండి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకత్వం బయలుదేరింది. ఈ సదస్సులో కరీంనగర్ జిల్లాలోని గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించనున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు ఉపాధ్యక్షులు రాయకంటి శ్రీనివాస్ , అంబాల సుశీల, శంకరపట్నం మండల కార్యదర్శి మైదం శెట్టి యుగంధర్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నేత సుంకరి సంపత్ ,జిల్లా కమిటీ సభ్యురాలు రామగిరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నిరసన

**సూర్య కరీంనగర్ టౌన్**



ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని పరీక్షలు నిర్వహణ నుండNTAను తప్పించి నీట్ రీ ఎగ్జామ్ నిర్వహించాలని కోరుతూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## వీణవంకలో ఘనంగా కవ్వంపల్లి జన్మదినం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, జిల్లా కార్యదర్శి గూటం హరి ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన డాక్టర్ కవ్వంపల్లి రాబోయే రోజులలో ఇంకా అనేక పదవులు చేపట్టాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గూటం హరి ప్రసాద్ రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు గంగాడి తిరుపతి రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య, పంజాల సతీష్, పర్లపెల్లి రమేష్, కర్ర తిరుపతి రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, అడిగొప్పుల సంపత్, కట్కూరి ఉపేందర్ రెడ్డి, జునుతుల మల్లారెడ్డి, ఎండి. రషీద్, జున్నుతుల మధుకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కంటే మహేందర్, పర్లపల్లి ప్రసాద్, పత్తి సమ్మిరెడ్డి, ఏలేటి శ్రీపాల్ రెడ్డి, రాజు, నాగిడి రామ్ రెడ్డి, కర్ర కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి కార్పొరేటర్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి కార్పొరేటర్లు సోమవారం ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కరీంనగర్ పట్టణ (1) ఇన్చార్జి , కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ , పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్ , చొప్పర్ వేణు తదితరులు ఉన్నారు.

## బస్టాండ్లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించండి

**– రీజనల్ మేనేజర్‌తో అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ నేతల**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ కరీంనగర్ జిల్లా శాఖ నేత లు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ రీజనల్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా బస్ స్టేషన్ ఆవరణలో ఉండేటువంటి దుకాణంలలో నాణ్యత లోపించిన తినుబందడారాలు, ఎంఆర్ పి కన్న అధిక ధరలకు వస్తువులు అమ్మడం,పరిశుభ్రత వంటి సమస్యలపైన దృష్టి సారించాలని కోరారు. బస్టాండ్ నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని , పలు పరిష్కార మార్గాలను ఆర్ఎంకు సూచించారు.రీజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి నిబంధనలు ఉల్లంగించిన దుకాణధారులపై తగిన చర్యలు తీకుంటామని , సమస్యలు పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రాహక్ పంచాయతీ సభ్యులు నాగమల్ల సురేష్ , భగవాన్ రెడ్డి,సురభి శ్రీధర్, రాపర్తి శ్రీనివాస్, దండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఎల్ఏ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ హైమద్ అలి ఆధ్వర్యంలో మానకొండూరు శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.నగరంలోని ఎస్.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి పిసిసి కార్యవర్గ సభ్యులు వైద్యుల అంజన్ కుమార్, రహమత్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజీ తదితరులు హాజరై కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ షాహిద్ కొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్‌లో తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నేతలు జాజుల జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ ల సమస్యపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తన పోరాటాల వలన బీసీ విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేశారని అన్నారు.ఇట్టి వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెడుతున్నారని తెలిపారు.బీసీ కులగనన చేయాలని చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ఏర్పాటుకు పోరాటం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.ఎస్ ఆనంద్,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారాజు రాకేష్ చారి , యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ,విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో బక్రీద్ పండుగ నిర్వహించుకోండి.

## - నిబంధనల ప్రకారం జంతు వధ చేయాలి.. - అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో సమన్వయంతో నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.రాంబాబు అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సమన్వయ సమావేశం సోమవారం %×ఐూజ% లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో బక్రీద్ పండుగను భక్తి భావనతో ఏలాంటి సంఘటనలకు తావివ్వకుండా సామరస్య పూర్వకంగా నిర్వహించుకోవాలని అన్నారు. పండుగ వేళ ఎలాంటి వదంతులు నమ్మకూడదని అన్నారు. పండుగ సందర్భంగా జంతువద స్లాటర్ హౌస్ లోనే చేయాలని, పశు సంవర్ధక శాఖ అధికారులు జారీ చేసిన పశు వులను మాత్రమే వదించాలనీ అన్నారు. వర్షాకాలం కనుక శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని, వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ధర్మపురిలో



స్లాటర్ హౌస్ తాత్కాలికంగా ఏర్పాటుకు మునిసిపల్ కమీషనర్ తో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలకు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మునిసిపల్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు శానిటేషన్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. డీఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ, సోషల్ మీడియా లో వచ్చే వదంతులు నమ్మవద్దని, పోలీసు అధికారులను సంప్రదించాలని అన్నారు. పలువురు మతపెద్దలు మాట్లాడుతూ, ఆవులను వదించబోమనీ తెలిపారు. పశువుల డాక్టర్ సర్టిఫికెట్ ఇచ్చిన వాటినే వదిస్తామని తెలిపారు. అంతకుముందు సహాయ సంచాలకులు నరేష్ పవర్ పాయింట్ ద్వారా పశు వధ, చట్టం,తదితర అంశాలపై వివరించారు. జిల్లాలో ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. వెల్గటూరు మండలం రాజరాంపల్లి, ధర్మపురి మండలం రాయపట్నం, మెట్పల్లీ మండలం రాజేశ్వర్ రావు పెట్, కొడిమ్యల్ మండలం జే ఎన్ టి యు క్రాస్ రోడ్, రాయికల్ మండలం బోర్నపల్లి లలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవీందర్, జిల్లా పశు సంవర్ధక అధికారి వేణుగోపాల్, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారి వంశీదర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఆర్.ఎస్.చిత్రు, డి ఎం ఓ ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, మత పెద్దలు, పాల్గొన్నారు.



## బోరు మోటార్ ను పరిశీలించిన కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మండలం సంగేమ్ గ్రామం లోని వడ్డెర కాలనీలో నీటి ఎద్దడి ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మంజూరైన నిధులతో నిర్మించిన బోరు బావి మోటారు ను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగాకాలనీ మహిళలతో మాట్లాడుతూ కాలనీవాసులందరూ కూడా నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. కాలనీమహిళలు మాట్లాడుతూ తాము పడుచున్న బాధలను గుర్తించి నిదులు మంజూరు కి కృషి చేసిన జువ్వాడి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు కృష్ణారావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శిరాజోజి సదానంద చారి ,రామచందర్రావు, శంకర్ గౌడ్, ముంజ రాజా గౌడ్, తీగల మహేష్ , తుకారాం ,బల్ల కొండ నవీన్ ,సంపత్తి ,మహేష్, గొల్ల దేవయ్య, రంగు శంకర్, తుదిగేని రాజేందర్, తుదిగేని అఖిల్ తదితరులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుని జన్మదినం సందర్భంగా అన్నదానం

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్ర శేఖర్ జన్మదినం సందర్భంగా పట్టణ పాత్రికేయుల ఆధ్వర్యంలో కోరుట్ల సేవాదళ్ సహకారంతో పట్టణంలోని నిరుపేద చిన్నారులకు ఒకపూట భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్,మహమ్మద్ సాజిద్ అలీ,సలావుద్దీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జానిల్,కిషన్,సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు,సభ్యులు మనోజ్,బన్నీ,ఆకాశ్,శ్రీజన్, చోటు తదితరులు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఆల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు అదివారం రోజున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికను అందజేసి వారి ఆశీస్సులు పొందారు. విద్యార్థులు అందరు ఒకే చోట చేరడంతో పాఠశాల ఆవరణమంతా సందడిగా నెలకొంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ, అంద రూ కలిసి ఉండాలని ,జీవితం లో ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఒక్కరి కొకరు సహకరిం చుకుంటూ, జీవితంలో అత్యున్నత స్థానానికి చేరుకోవాలని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తల్లిదండ్రులను వదల కూడదని, సమాజంలో మంచి గుర్తింపును తెచ్చుకోవాలని తెలిపారు. అనంతరం అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి, తదుపరి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం వారు చదువుకున్న జడ్పీహెచ్ఎస్ అల్లిపూర్ పాఠ శాలలో వారి బ్యాచ్ కి చిహ్నంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు గంగారాం, రహీమ్, మురళి మనోహర్, శ్యాంసుందర్,తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో పై అవగాహన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ మండలం అంబరిపేట్ గ్రామంలో మహిళలకి సోమవారం బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. సఖి 181, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఇంట్లో తల్లిద ండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్ కి ఫోన్ చేయాలని, వికలాంగుల కి ,పింఛన్ సదరం సర్టిఫికెట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్న, టోల్ ఫ్రీ నెంబర్లకి ఫోను చేయాలన్నారు. సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి వో ఏ శేఖర్,సీసీ విద్య సాగర్, కళావతి మహిళా సాధికారత కేంద్రం టీమ్ గౌతమి, హేమాశ్రీ పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సూర్య జగిత్యాల టౌన్**



జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైందని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నరసింహ తెలిపారు. జగిత్యాలలో సోమవారం జరిగిన కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో అందరి ఆమోదంతో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వివరాలను నరసింహ వెల్లడించారు. జిల్లా అధ్యక్షురాలిగా బాలే పద్మ, గౌరవ అధ్యకులుగా వెన్న మహేష్, చీఫ్ అడ్వైజర్ గా సుతారి రాములు, ప్రధాన కార్యదర్శిగా సింగం మాధురి లు ఎన్నికయారని వివరించారు.

## అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్ లో శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

అడ్మినిస్ట్రేషన్ అఫ్ జస్టిస్ లో 3 సంవత్సరాల శిక్షణ పొందుటకు షెడ్యూల్డ్ కులాలకు చెందిన అర్హత గల లా పట్టభద్రుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జగిత్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తులు ఈ నెల 6 నుండి జులై 6 వరకు ఆన్ లైన్ ఈ పాస్ వెబ్ సైట్ %ఫ్ట్రిజూ7/వశ్రీఖఅ-స్త్రుఖుఖువజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక చేయబడ్డ వారికి 3 సంవత్సరాల శిక్షణలో నెలకు రూ 3000 చెల్లిస్తామన్నారు. పుస్తకాలు, ఫర్నిచర్ కొరకు రూ 50,000 మంజూరు చేయబడతాయని వివరించారు. అభ్యర్థుల ఎంపిక జులై 15 న ఉంటుందని తెలిపారు.పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



## అక్రమ మట్టి తవ్వకాలను ఆపి వేయండి

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండ లంలోని నమలికొండ శివారు గ్రామం గోపాలరావుపేట లోని జాఫర్ ఖాన్ చెరువులో అక్రమంగా గత కొన్ని రోజు లుగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారని గ్రామ మత్యకార కుటుంబ సభ్యులు గ్రామ రైతులు ప్రజలు అడ్డుకోవడం జరిగింది. ఈ సంధర్భంగా మత్సకారులు, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈ అక్రమ తవ్వకాలపై 29-05-2024 రోజున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి, డిప్యూటీ ఇంజనీర్ కి అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకొని ఎవరికి పర్మిషన్ ఇవ్వకూడదని సుమారు 100 మంది రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అని తెలిపారు.అధికారులు మేము ఎవరికి పర్మిషన్ ఇవ్వము ఇప్పుడు అక్రమంగా మట్టి తీసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పి మళ్లీ పర్మిషన్ ఇచ్చి అక్రమ మట్టి తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారు అని అన్నారు.దీనికి నిరసనగా మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. ఇట్టి మట్టి తవ్వకాలను ఆపకపోతే ప్రతిరోజు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరి%శీ%చారు . ఈ కార్యక్రమంలో బండ నరసింహారెడ్డి కిసాన్, కోమటి శేఖర్ సిపిఎం జిల్లా నాయకులు, నల్ల రాజరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పరశురాములు, కాసం లక్ష్మీరాజం, మనో హర్ రెడ్డి, కోమటి లచ్చయ్య, మత్స్యకార కుటుంబ సభ్యులు, ఆయకట్టు రై తులు, గ్రామ ప్రజలు, బిజెపి కాంగ్రెస్, బీఆర్ఎస్, నాయకులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణారావు

**సూర్య, కోరుట్ల టౌన్**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రాకేష్ కుటుంబాన్నిసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం పరామర్శించారు. కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ లో నివాసముంటున్న భూమయ్య గృహానికి వెళ్లి మృతుడు రాకేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కృష్ణారావు వెంట బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ సి డి సి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి కొత్త పెల్లి రాజారెడ్డి తదితరులు ఉన్నారు



సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

మంగళవారం 11 జూన్ 2024 5


## అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తున్న

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**

అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే



ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజు, యూనిఫామ్ ఫీజు, బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు టెక్నో, ఈ టెక్నో, డిజి, టాలెంట్, ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల వద్దని పాఠ్యపుస్తకాలను అమ్మొవద్దని ఉన్న వాటిని కూడా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి, స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపును రద్దుచేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, పెద్దపల్లి నగర కార్యదర్శి యతిరాజు అజయ్, నాయకులు రిషి తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెగడపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో సోమవారం భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడు అనుముల మధుకర్ హాజరై గ్రామ కమిటీ సభ్యులను కార్మికుల సమక్షంలో నియమించాడు. కార్మికులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. సంఘం బలోపేతానికి కార్మికులందరూ సహకరించాలన్నారు. గ్రామ కమిటీలతోనే సంఘం బలోపేతం జరుగుతుందన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎండి సుకూర్, ఉపాధ్యక్షులు కాసర్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శి చలిగంటి రాజేశం, సహాయ కార్యదర్శి రాచర్ల బిక్షపతి, కోశాధికారి చిలువేరు సదయ్య నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ ఎండి మజీద్ ,ఐత రాములు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మహా శివుడి పరమ భక్తుడు రజకుల ఆరాధ్య దైవం మడేలేశ్వరుడు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ బి.సి సెల్ అధ్యక్షుడు మరియు పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెండ్యాల మహేష్ పాల్గొని పంచా మృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 11వ శతాబ్దం భక్తి ఉద్యమాల సమయంలో కఠోరమైన తపస్సు చేసి ఆ మహా శివుడి ఆశీస్సులు పొంది శివుడి భక్తులలో ప్రథమ భక్తుడిగా పేరుగాంచిన గొప్ప వ్యక్తి మడేలేశ్వర స్వామి అని, రజక జాతికి సంబంధించిన శివ భక్తుడిగా రజక జాతి మడేలేశ్వర స్వామిగా దేశవ్యాప్తంగా పూజలు అందుకుంటున్న స్వామి వారు మడలేశ్వర స్వామి అని, ఆ మడేలేశ్వర స్వామి యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్క రజకుల పైన ఉండాలని, రాబోయే రోజుల్లో మడేలేశ్వర స్వామి ఆశీస్సులతో ఉన్నతమైన స్థానాల్లో ప్రతి ఒక్క రజక బిడ్డ ఉండే విధంగా మనమందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మదాసీ శ్రీనివాస్ , మాదాసి శ్రావణ్,పెద్దపల్లి జిల్లా రజక విద్యార్థి విభాగం అధ్యక్షుడు బండి రంజిత్ కుమార్, మండల అధ్యక్షుడు దర్మల రాజయ్య, సెంటినరీ కాలనీ గ్రామ అధ్యక్షులు సమ్మయ్య,కొత్తపల్లి రాజమల్లు , బండి మొండయ్య, చెలికట్ల మల్లేష్, బండి అంకుల్, రాజయ్య, కమిటీ సభ్యులు మాదాసి రాజమల్లు,బలులు, రాజేశం, బండి గటేశ్, ముషేక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలింపు నిలిపివేయండి

**– కలెక్టర్‌కు ఫిర్యాదు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వం చెరువుమట్టిని పారిశ్రామిక, వ్యవసాయ అవసరాల కొర కు అనుమతిస్తామని ప్రకటించింది. చెరువు నుండి మట్టి అనుమతులు తీయాలంటే సంబంధింత ఇరిగేషన్ శాఖకు అప్పగించినది. వ్యవసాయ పొలాలకు వదిలి ఇటుక బట్టీల వ్యక్తులకు మంథని మండలం బిట్టుపల్లి చెరువులో మట్టి కొనుగోలుకు అనుమతిచ్చాడు. అనుమతి కొంత.. తవ్వింది కొండంత. నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న ఇరిగేషన్ అధికా రులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. అమ్ముకోవడాన్ని ప్రోత్సాహించి అవినీతి కి పాల్పడిన మంథని ఇ.ఇ.పై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు అనుమతి పొందిన దానికంటే అధిక మొత్తంలో మట్టిని తరలించిన వైనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వనికి రావాల్సిన రాయల్టీ వసూలు చేయాలని రంగాపూర్ , రాఘవపూర్ గ్రామస్తులు కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా చొరవ తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశా లలో చదువుకునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం అన్నారు. కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె బడిబాట కార్యక్రమం పై అవగహన కల్పించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన, మధ్యాహ్నం భోజనం లాంటి అన్ని సౌకర్యాలు కలిగిస్తారు కనుక అందరూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకునేలా ప్రతి తల్లి తండ్రి చొరవ తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. యువత పెడుతూవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని, నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నా రని, తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని, నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని, తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది, అలాగే వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు కోండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కట్కూరి శ్రీవల్లి, జిన్న రమా, కన్నూరి రేణుక, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని కలవచర్ల గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు మంథని ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రాల టీచర్లు బడి - బాట కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సమతుల్యమైన పౌష్టికాహారం అందించనున్నట్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి.రజిత, జీ. అనసూర్య, డి.రమాదేవి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గోవధశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మున్సిపల్ కార్యాలయంలో సాయికుమార్ వినతి**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి నగరంలో అనుమతి లే కుండా కొనసాగుతున్న గోవ ధ శాలలపై కఠిన చర్యలు తీసుకో వాల ని హిందు వాహిని జిల్లా సహసంయోజక్ ఉయ్యంకార్ సాయి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ, ఈ నెల 17న బక్రీద్ నేపథ్యంలో పెద్ద ఎత్తున గోవులను వధించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కోట్లాది మంది హిందువులు ఆరాధ్య దైవంగా భావించే గోమాతను కొంతమంది వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా వధిస్తున్నారని ఆరోపించారు. గోవులను తరలించే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఏడాది లాగే గోవధ నిషేద చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గోవధ చేయడం చట్ట విరుద్ధమని అలాంటి వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో నగర అధ్యక్షుడు పూసాల శ్యాం, ప్రధాన కార్యదర్శి వెంకట్ సాయి, నాయకులు రాకేష్, వెంకటేష్, అరుణ్ ,రీక్షిత్,పవ న్,శ్రీకాంత్,అజయ్, నరేష్, తదితరులు ఉన్నారు.

## డబుల్ రోడ్డు పనులు ప్రారంభించాలని బిజెపి శ్రేణుల రాస్తారోకో

**సూర్య జూలపల్లి**

జూలపల్లి మండల కేంద్రం నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని నిరసిస్తూ,జూలపల్లి హుస్సేన్ మియా వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక పాత బస్టాండ్ ప్రాంతంలో బిజెపి పార్టీ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు.రెండురోజుల్లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేలా,వాగుపైన నూతన బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో 10 రోజుల అనంతరం జిల్లా కేంద్రానికి పాదయాత్ర,ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి కార్యక్రమాలు చేస్తూ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురేష్ రెడ్డి, అమరగాని ప్రదీప్ కుమార్,వేల్పుల ఓదెలు,కంకణాల జ్యోతిబసు,మెండే రాజయ్య,తీగల అశోక్, పెద్దల్ల ఐలయ్య, దాడి రవీందర్, దొడ్ల రాజయ్య,గుమ్మడి శంకరయ్య,,సతీష్,మేరుగు కనకయ్య,వెంసాని కొమురయ్య,అడ్డగుంట ధర్మరాజు,పెసరు అంజయ్య,బొడిగే లక్ష్మణ్, నగునూరి లక్ష్మీనారాయణ,గుంటిఅశోక్, అభిషేక్,మనోహర్,కుమార్, ఎల్లేశం,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు
# శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గంగపురం కిషన్ రెడ్డి (సికింద్రాబాద్, MP) కేంద్ర మంత్రి, బండి సంజయ్ కుమార్ (కరీంనగర్, MP) కేంద్ర సహాయమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కేంద్ర మంత్రులు గంగపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడతారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయం లోనే రాజకీయాలని..అనంతరం అభివృద్ధి,సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకూ అతీతంగా ఒకరికోకరు పరస్పరమైన సహకారంతో ముందుకువెళ్లడమే ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తారని ఆశించారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రధానమైన సమస్యలయిన కరీంనగర్ లో డంపింగ్ యార్డ్ సమస్య... పరిష్కరిచడం, కరీంనగర్‌కు ట్రిబుల్ ఐటీ తీసుకురావడం ....సిరిసిల్లకు చేనేత సాంకేతిక కేంద్రం తేవడం. కరీంనగర్ నుండి వరంగల్ వరకు హైవే పనులు వేగవంతం ,హన్మకొండ నుండి సిద్దిపేట హైవే వేగవంతంపూర్తి



చేయాలి. తీగలగుట్టపల్లి ఉప్పల్ బ్రిడ్జిలను వేగవంతం చేయడం,గ్రానైట్ పరిశ్రమ సబ్సిడీలు విడుదల , గ్రానైట్ వ్యర్థాల కాలుష్య నిర్వహణ ప్రణాళిక,సిరిసిల్ల లో నవోదయ కేంద్రం... ఏర్పాటు చేయడం ,సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్య పరిష్కరించడం,కరీంనగర్ స్మార్ట్ సిటీ లో జరిగిన అవినీతి వెలికితీత...స్మార్ట్ సిటీకి నిధులు తేవడం...కరీంనగర్ రైల్వే స్టేషన్ ను ఎఫ్ గ్రేడ్ నుండి డీ గ్రేడ్ కి తీసుకురావాలి...కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతిరోజు రైలు నడిచే విధంగా చేయడం... హైదరాబాద్,మనోహరాబాద్ , సిద్దిపేట కు వచ్చిన రైల్వే లైను కరీంనగర్ కు అతి త్వరగా కనెక్ట్ చేయడం....కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉన్న దేవాలయాలకు నిధులు తీసుకురావడం....శాతవాహన యూనివర్సిటీ ని మరింత అభివృద్ధి చేయడం ... కరీంనగర్ ప్రజల, ఆ దేవుడి దయవల్ల మీకు కేంద్రంలో మంత్రి పదవి లభించింది. దయచేసి ఈ పనులను చిత్తశుద్ధితో చేపట్టి, మీరు ఇప్పుడు మంత్రిగా ఉన్నందున కరీంనగర్‌ను అభివృద్ధి చేయండి – తెలంగాణ రాష్ట్రానికి నిధులు మరియు కేంద్ర మద్దతు అవసరం – దయచేసి మీ స్వంత రాష్ట్రానికి గరిష్ట నిధులు కేటాయించడానికి క్రియాశీల పాత్ర పోషించండి అని అన్నారు.

## మన్నెంపల్లి గ్రామంలో బడిబాట

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో పిఎస్ పాఠశాల, హై స్కూల్ పాఠశాల విద్యార్థులను నమోదు చేయడానికి గ్రామంలోని ఇంటింటికి పోయి ప్రభుత్వ స్కూళ్లలో వసతుల గురించి మధ్యాహ్న భోజనం షూస్, స్కూల్ డ్రెస్ లు, నాణ్యమైన విద్య అన్ని రకాల వసతులను, కల్పిస్తుందని మనందరం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రైవేట్ స్కూల్ లకు వెళ్ళవద్దంటూ పిల్లల తల్లితండ్రులకు అవగాహన చేయడం జరిగింది, పిల్లలను నమోదు చేయడం జరిగింది.ప్రైవేటు వద్దు ప్రభుత్వం ముద్దు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పార్థసారధి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, మన ఊరు మనబడి పూర్వ విద్యార్థి రావుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు తిరుపతి గౌడ్, రాజయ్య, నరసింహస్వామి, హనుమంతరావు,సత్యనారాయణ, శివకుమార్, సునీత మేడం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో బ్లడ్ డొనేషన్

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ చేత కేక్ కట్ చేయించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి అవ్వ పద్మ, మహిళా మండల అధ్యక్షురాలు చింత రెడ్డి పద్మ దేవాలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, బీసీ సెల్ మండల అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగురి సదానందం, గొట్టి మధు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, అభిమాన కార్యకర్తలు పాల్గొ న్నారు. మానకొండూరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న మండల అధ్యక్షులు గొప్ప గోని బసవయ్య గౌడ్ బ్లడ్ డొనేషన్ చేశారు.

## మిషన్ భగీరథపై శిక్షణ తరగతి

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేంద్రంలో కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం నాడు కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీ వో శ్రీవాణి సమక్షంలో మిషన్ భగీరథ పై శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వివో ఏల కు మిషన్ భగీరథ పై శిక్షణ తరగతులో ఇంటింటి మంచినీటి సర్వే తప్పకుండా ప్రతి ఒక్కరు నిర్వహించాలని వారు అన్నారు. టిఓటి కరీంనగర్ ఎంపీడీవో సిహెచ్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీఓ ఎండి ఖాజా బషీరుద్దీన్ పాల్గొన్నారు.

## ఘనంగా కవ్వంపెల్లి జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలోని కాంగ్రెస్ జెం డా గద్దె ఆవరణలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు మానకొం డూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 58వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాయకులు బ్లాక్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్ నాయి, రావుల శ్రీనివాస్ గౌడ్, మండల్ నాయకులు బుర్ర కనుకయ్య గౌడ్, గుంటి శ్రీనివాస్, పొట్ట శ్రీనివాస్ యాదవ్, దుర్గం మధునయ్య, బోయిని ఎల్లయ్య , తాళ్లపల్లి కిరణ్ గౌడ్ ,పార్నంది కిషన్, పారునంది దుర్గయ్య, రావుల కృష్ణ, గుంటి అయోధ్య, పోతుగంటి శ్రీనివాస్, గోదర చరణ్ కుమార్, సానగొండ నరసింహస్వామి, పరు నంది మల్లేశం, సుధాగోని శ్రీనివాస్ గౌడ్, గంగిపల్లి అంజయ్య, మార్త దశరథం, మచ్చ కొమురయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**సూర్య హుజురాబాద్**

డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, యేముల పుష్పలత, లావణ్య, ఆలేటి సుశీల, లక్ష్మి, రాధ, మహేశ్వరి, కొలిపాక శంకర్, ఎర్ర రవీందర్, ఎర్ర రమేష్, ఎర్ర శ్రీనివాస్, గూడూరు స్వామి రెడ్డి, బండారి సదానందం, సలీం, ఎండి. చందు, వడ్లూరి విజయ్ కుమార్, నేరెళ్ల మహేందర్ గౌడ్, మోరే తిరుపతి, రాఘవేంద్ర, బిక్షపతి, విద్యాసాగర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఎర్ర కుమార్, కిరణ్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, సంపత్, తౌసిఫ్ పాల్గొన్నారు.

## మిషన్ భగీరథపై శిక్షణ

**సూర్య వీణవంక**



మిషన్ భగీరథ పథకంపై సమగ్ర సర్వే చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. పథకం అమలు చేస్తున్న గ్రామాలకు సక్రమంగా నీళ్లు అందుతున్నాయా...? లేదా...? ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా...? సరఫరా చేస్తున్న నీళ్లు ప్రజలకు సరిపోతున్నాయా....? అనే అంశాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు సర్వే చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మండలంలో సర్వే చేసేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి టీచర్లు, ఐకెపి, ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఎంపిక చేశారు. సోమవారం మండల కేంద్రంలో అధికారులు ఈ సర్వేకు ఎంపిక చేసిన వారికి సర్వే చేసే విధానం, యాప్ లో వివరాల నమోదు చేయడం పై శిక్షణ ఇచ్చారు. గ్రామాల వారీగా సేకరించిన వివరాలను మండల, జిల్లా స్థాయిలో క్రోడీకరించి రాష్ట్రస్థాయికి నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ, పంచాయితీరాజ్ శాఖ, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద వైద్య విద్యార్థినికి యుప్ టివి అధినేత ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



ఓ పేద వైద్య విద్యార్థినికి వీణవంక మండల కేంద్రానికి చెందిన యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి సోమవారం 25 వేల ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల ప్రకారం వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన పర్లపెల్లి ప్రజ్వల తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించిన వెంటనే స్పందించి ప్రతి సంవత్సరం ఆర్థిక సాయం చేస్తున్నందున ఉదయనందన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నేను కూడా డాక్టర్ చదువు పూర్తి చేసుకుని పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో భాగం అవుతానని ప్రజ్వల అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే తన రైతు బంధు డబ్బులను నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువు కోసం, వారి భవిష్యత్తు కోసం తన రైతుబంధు డబ్బులను ఇస్తున్న వ్యక్తి తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి వ్యక్తి పాడి ఉదయ్ నందన్ రెడ్డి అని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, దాసారపు లోకేష్, వంశీకృష్ణ, చిట్టీ, తాళ్లపెల్లి కుమారస్వామి, నాని, తోట్ల రాకేష్, సిరిగిరి శేఖర్, కోరే రాకేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి జన్మదిన వేడుకల్లో మండల నాయకులు

**సూర్య, వీణవంక**



కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వీణవంక కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, చేపూరి రాజు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యేకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని వారు కోరారు.

## బండి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

**సూర్య, వీణవంక**



కేంద్ర మంత్రిగా బండి సంజయ్ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం వారి గృహంలో వీణవంక మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరసింహ రాజు, ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, సోంపల్లి సంపత్ రావు, నాయకులు శివరాత్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవ్వంపెల్లి జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా సోమవారం ఇల్లందకుంట శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవస్థానంలో వేదంపండితులు వారి పేరు మీద అర్చన పూజ కార్యక్రమాలు జరిపి, వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని దీవించారు. అనంతరం మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు, మండల కాంగ్రెస్ నాయకులు ఎల్ ఎం డి కాలనీలోని ప్రజాభవన్ వెళ్లి సత్యనారాయణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసీ, వారిని శాలువాతో సన్మానం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. అలాగే జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ బుక్స్ పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పర్లపెల్లి నాగరాజు, పాతకాల అనిల్, గోలి కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తం కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 11 వ తేది మంగళవారం రోజు ఉదయం 9 నుండి 10 గంటల వరకు రైతు నేస్తంలో అధిక సాంద్రతతో పత్తి సాగుపై మెలకువలు కార్యక్రమం ఉంటుందని హుజురాబాద్ ఏవో సిహెచ్ సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని సలహాలు, సూచనలు తెలుసుకోవాలని అన్నారు. రైతులకు ఉన్న సందేహాలను శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.



ప్రతి దినపత్రిక సూర్య www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 11 జూన్ 2024 7


# గొర్రెల స్కీమ్ డిడి డబ్బులు వాపస్ ఇవ్వండి సార్

**- రెండో విడత కోసం ఏడాది నుంచి ఎదురుచూస్తున్న గొల్ల కురుమలు...**

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత..**

**సూర్య గంభీరావుపేట**

రెండో విడత గొర్రెల యూనిట్ల కోసం ఏడాది క్రితం డీడీలు చెల్లించిన గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గొల్ల కురుమలు కట్టిన డబ్బులు వాపస్ ఇవ్వాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం రెండో విడతలో అర్హులైన గొల్ల కురుమలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. గొర్రెల ధరలు పెరగడంతో రెండో విడతలో



యూనిట్ దర పెంచేసింది. ఒక్కో యూనిట్ రూ. 1.75 లక్షలు కాగా, లబ్ధిదారులు వాటా కింద రూ.43,750 కట్టాలని అప్పటి ప్రభుత్వం సూచించింది. మిగతా ఖర్చును రాయితీ కింద ప్రభుత్వమే భరిస్తుందని చెప్పింది. ఈ మేరకు రెండో విడత గొర్రెల పంపిణీకోసం లింగన్నపేట గ్రామ గొల్ల కురుమలు దాదాపు 51 మంది డీడీలు చెల్లించారు. ఇంతలో ఎన్నికలు రావడంతో గొర్రెల పంపిణీ ఆగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పథకం అమలు చేయలేదు. దీంతో ఏడాది గడిచిన గొర్రెలు పంపిణీ చేయక కట్టిన డీడీలు వాపసు ఇవ్వక పశు వైద్యాధికారుల కార్యాలయ చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతి పత్రం అందజేసి వెంటనే ఖాతాలో కట్టిన డబ్బులు జమ చేయాలని గొల్ల కురుమలు వినతి పత్రం అందజేశారు. అధ్యక్షులు మెండే ఎల్లం. గౌరవ అధ్యక్షులు మెండే బాలమల్లయ్య. మెండే సుమన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిరిసిల్ల బిజెపి నేతల సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత ప్రధానిగా మూడవసారి మన ప్రియతమ నాయకుడు నరేంద్ర మోడీ,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో టపాసులు పేల్చి,స్వీట్ లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి బర్కాం నవీన్ యాదవ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పత్తిపాక సురేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ నరేష్,ఉపాధ్యక్షులు అంజన్న,మోర శ్రీహరి,దుమాల శ్రీకాంత్,గుడ్ల విష్ణు, మొర రవి,భారతీయ జనతా పార్టీ పట్టణ జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న భక్తులకు పాలు వితరణ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రాజన్న ఆలయ భక్తులకు స్థానిక వ్యాపారవేత్త కటకం కిషన్ రాజ్యలక్ష్మి వారి కుమారుడు కటకం నాగరాజు- రాధిక దంపతులు సోమవారం భక్తుల రద్దీ దృష్ట్యా కోడె మొక్కులు చెల్లించుకు నే వారికి క్యూలైన్లలో ఉన్న భక్తులకు సుమారుగా 100 లీటర్ల వేడి పాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బి.శ్రీనివాస్ ఉన్నారు.

## 14న జెడ్పి సర్వసభ్య సమావేశం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఈనెల 14న రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో ఉమా రాణి తెలిపారు. సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం10:30 గంటలకు జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. జిల్లా పరిషత్ సభ్యులు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నిర్విఘ్నంగా 1141 రోజులుగా అన్నదానం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాత ల సహకారంతో గత 1141 రోజు లుగా నిర్విఘ్నంగా అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ప్రతి రోజు నిర్వహిస్తున్న అన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు,రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద యాచకులకు,పేదలకు అన్నార్థులకు స్వీట్లతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,సోమవారం అన్నదాతలుగా గొట్టం శైలజ- శ్రీనివాస్ దంపతులు,జవ్వాజి బాలవ్వ,జవ్వాజి విజయ,వారి కుటుంబ సభ్యులు,బూర్గుల శ్రావ్య,శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత- వేం వేంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ- సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ-బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. సోమవారం అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్,గొట్టె మనోహర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్,చల్లా సత్తయ్య,సగ్గు రాహుల్,బొడ్డు కృష్ణ,బండి చంద్రమౌళి,అన్నం నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లాలో అనుమతిలేని పాఠశాలలపై చర్యలు తీసుకోవా లని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుమతి లేని పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నా రు. ఈ విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్నందున గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాల మీద చర్యలు తీసుకోవాలని,పాఠశాల యాజ మాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని,పాఠశాలలకు ఆట స్థలాలు లేకుండా నడిపిస్తున్నటువంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో నోటీసు బోర్డులో ప్రతి తరగతికి సంబంధిన ఫీజుల వివరాలను తెలిపే విధంగా ఉండాలని,విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,రుద్రవేవి,సుదీప్,కొడం వెంకటేష్,భాను తిరుపతి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘము జిల్లా అధ్యక్షునికి మండల అధ్యక్షుని సన్మానం

**సూర్య ముస్తాబాద్**



మున్నూరు కాపులు అన్ని విధాలా ఎదగాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య అన్నాడు. సోమవారం స్థానిక ఫంక్షన్ హాల్ లో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు మెంగని రాజు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఏర్పాటైన సంఘ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని అన్నాడు. ఆర్థికంగా , రాజకీయ పరంగా మున్నూరు కాపులు ఎదగాలంటే మన అందరి కృషి తప్పని సరి అన్నాడు. ఈ కార్యక్రమం లో మండల సంఘ సభ్యులు మనోహర్, శీలం స్వామి, దేవేందర్,ధర్మేంధర్, నర్సయ్య, శ్రీధర్,శ్రీనివాస్, దినేష్,విజయ,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలు తనిఖీ చేసిన ఏఈఓ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం, మర్తనపేట గ్రామాలలోని విత్తన, ఫర్టిలైజర్ మందుల దుకాణాలను ఏఈఓ హేమాజీ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా దుకాణాలకు సంబంధించిన లైసెన్స్, సరైన పత్రాలను పరిశీలించారు. నిర్వహకులు నమోదు చేస్తున్న రికార్డులను, పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని విత్తన దుకాణాదారులకు సూచించారు. ప్రతి షాపులో విత్తనాల ధరలు, స్టాక్‌కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని, రైతులకు అందించే రసాయనిక ఎరువుల రికార్డులను తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలుచేసే సమయంలో తప్పకుండా రషీదు తీసుకోవాలని కోరారు. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు.

## బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ

**సూర్య కోనరావుపేట**



కోనారావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన అవురం రాజవ్వ ఇటీవల మృతి చెందిగా సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వీరి వెంట ఎంపీపీ చంద్రయ్య గౌడ్,సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ సంతోష్, ప్యాక్స్ చైర్మన్ రామ్మోహనరావు, గెంట శ్రీనివాస్, ఉప్పుల శ్రీనివాస్, మైలారం రాము, మధు, రాజు, దినకర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి. విజయలక్ష్మి**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాల్ పోస్టర్ ను కళాశాల ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆన్లైన్ దోస్త్ లో మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంచుకొని కలశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను సంపూర్ణంగా వినియోగించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పిట్ల దాసు కృష్ణప్రసాద్ లతో పాటు పలువురు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే సకల వసతులు

**సూర్య గంభీరావుపేట**



ప్రభుత్వ పాఠశాలలోనే సకల వసతులు ఉంటాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తారని దమ్మన్నపేట జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ తెలిపారు. మండలంలోని పొన్నాల పల్లెలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పల్లె స్నేహ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మౌలిక వసతులు, డిజిటల్ క్లాస్ రూమ్స్ విశాలమైన తరగతి గదులు ఆటస్థలం ఉంటాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని కోరారు. పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని ఉన్నత విద్యా కొరకే డబ్బులు పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ ఉద్యోగాలు గాలిలో దీపాలు

- చాలావరకు మోసపూరితమే
- నమ్మించి నట్టేట ముంచుతున్నారు
- పెరిగిపోతున్న గల్ఫ్ బాధితులు
- జిల్లాలో ఆగని నఖిలి గల్ఫ్ ఏజెంట్ల ఆగడాలు




**సూర్య జగిత్యాల**

జగిత్యాలకు చెందిన ఓ వ్యక్తి గత సంవత్సరం ధర్మపురి రోడ్డు వైపు మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేసి విదేశాలకు పంపిస్తానని నమ్మించి గ్రామీణ యువత నుండి సుమారు 5 కోట్లు వసూలు చేసి పరారయ్యాడు. సారంగాపూర్ మండలానికి చెందిన మరో వ్యక్తి ఇంకొకరితో కలిసి ఇజ్రాయిల్ పంపిస్తా అని నమ్మించి ఒక్కొక్కరి వద్ద 6 లక్షల చొప్పున ఆరుగురి నుండి 36 లక్షలు వసూలు చేసి చేతులెత్తేశాడు. డబ్బులు తిరిగి ఇప్పించమని అతని వెంట తిరిగినా ఫలితం లేకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా అందులో ఒక నిందితుడిని ఇటీవల పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇలా జిల్లాలో రోజురోజుకు గల్ఫ్ మోసాలు పెరిగిపోతున్నాయి. గల్ఫ్ లో మంచి ఉద్యోగాలు ఆకర్షనీయమైనా జీతాలు ఉన్నాయని సోషల్ మీడియాలో ప్రచారం చేసి నిరుద్యోగ యువతను ఆకర్షిస్తున్నారు. వారిని ఇంటర్వ్యూలు ఉన్నాయని తేదీ, స్థలం ప్రకటించి అక్కడికి రప్పించి అరచేతిలో స్వర్గం చూపుతారని జిల్లాలో చర్చ జరుగుతుంది. వారిని నమ్మి గల్ఫ్ వెళితే అక్కడి ఉద్యోగాలు గాలిలో దీపాల లా ఉంటున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు అప్పు చేసి గల్ఫ్ దేశాలకు వెళితే ఏజెంట్ చెప్పిన ఉద్యోగం అక్కడ లేక కొందరు ఇబ్బందులు పడితే మరికొందరికి చెప్పినంత జీతం రావడం లేదని బాధ పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కాగా జిల్లాలోని మ్యాన్ పవర్ కన్సల్టెన్సీల్లో కొన్ని లైసెన్స్ కలిగి ఉండగా చాలావరకు లైసెన్స్ లేకుండానే కొనసాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా తరచూ పోలీసులు ఏకకాలంలో మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలపై దాడులు నిర్వహించి వారి వద్ద నుంచి పాస్పోర్టులు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని విచారిస్తున్న సందర్భాలు ఉన్నప్పటికీ గల్ఫ్ మోసాలు ఆగకపోవడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు గల్ఫ్ ఉద్యోగం పేరిట గాళం వేసి వారి వద్ద డబ్బులు గుంజి తర్వాత చేతులెత్తేసే ముఠాలు జిల్లాలో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పోలీసులు అనుమతి లేని మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలు, నకిలీ ఏజెంట్లపై కఠినంగా వ్యవహరించకపోతే గల్ఫ్ బాధితుల సంఖ్య జిల్లాలో భారీగా పెరిగిపోయి ఆత్మహత్యలు, ఆకలి చావులు ఎక్కువ అవుతాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గల్ఫ్ మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల సమస్యల పరిష్కారం వేగవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం ఐ డి ఓ సి లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దరఖాస్తు దారుని సమస్య పై వచ్చే అర్జీలను ఆయా సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగు చర్య తీసుకొని అర్జీ దారునికి తెలియజేయాలనీ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో 48 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. అదనపు కలెక్టర్లు దివాకర, పి. రాంబాబు, ఆర్డీఓ లు పి.మధుసూదన్, శ్రీనివాస్ , జిల్లా అధికారులు, తదితరులు ప్రజా వాణి లో పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారుల లాగిన్ లో పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తు పై తీసుకున్న చర్యలను రాష్ట్ర స్థాయి అధికారులకు, దరఖాస్తు దారునికి భరోసా కల్పించేవిధంగా సమాచారం తెలియజేయాలని అన్నారు. శాశ్వత పరిష్కార దిశగా జవాబు అందించాలని సూచించారు.

### నేడే శ్రీ మహాశక్తి దేవాలయ

# చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు

- శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- 14వ వార్షిక మహోత్సవ వేడుకకు సర్వాంగ సుందరంగా ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురిలో శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ అనంత నాగేంద్ర స్వామి దేవత మూర్తులతో కొలువైన దివ్య, మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ (14) వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు మంగళవారం రోజున శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. వార్షికోత్సవ మహోత్సవ వేడుకల కోసం శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది.. విజయానికి ప్రతిరూపంగా నిలిచే శ్రీ మహాదుర్గ అమ్మవారు, భోగభాగ్యాలు, సకల సిరిసంపదలు అందించే శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, జ్ఞానానికి, విద్యకు ప్రధాయినిగా నిలిచే శ్రీ మహాసరస్వతి అమ్మవారు ఒకే చోట నిలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయము. హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామీజీ పర్యవేక్షణలో, దేవాలయ నిర్వాహకులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో 17/6/2010వ సంవత్సరంలో శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి , శ్రీ మహాసరస్వతి, శ్రీ లక్ష్మి గణపతి, అనంత నాగేంద్ర స్వామి సహిత నవగ్రహ దేవత విగ్రహ ప్రతిష్టతో శ్రీ మహాశక్తి దేవాలయానికి అంకురార్పణ జరిగింది. అరుదుగా ఉండే దేవాలయాలలో శ్రీ మహాశక్తి దేవాలయం ఒకటిగా చెప్పుకోవచ్చు. తెలంగాణ వ్యాప్తంగా ఏక్కడ లేని విధంగా శక్తి స్వరూపులైన ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి దేవి ఇక్కడి మహాశక్తి దేవాలయంలో కొలువు తీరడంతో ప్రసిద్ధ దివ్య క్షేత్రంగా విరాజిల్లుతుంది. నిష్టతో కొలిచిన భక్తులకు ఇక్కడి అమ్మ వార్లు కొంగు బంగారంగా నిలిచారు.14 ఏళ్ల దేవాలయ ప్రస్థానంలో ఆలయ విశిష్టత నేడు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. దివ్య మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ మహాశక్తి దేవాలయాన్ని సందర్శించడానికి అనునిత్యం అశేష సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తున్నారు. ముఖ్యంగా శ్రీ మహాశక్తి దేవాలయం ఏర్పాటై 13సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేశారు. హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి ఆధ్వర్యంలో నేడు మంగళవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ 14వ వార్షికోత్సవము నిర్వహించనున్నారు.ఉదయం 4:30 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంత నాగేంద్ర స్వామి వారికి జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యా వాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం, లక్ష్మీ గణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగ అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం చేపట్టనున్నారు. సాయంత్రం 7 గంటలకు సుహాసినిలచే సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా కార్యక్రమాలను వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ వార్షికోత్సవ వేడుకల్లో పూజా కార్యక్రమాల్లో సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొంది, కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ లో కార్యకర్తల సమక్షంలో కవ్వంపల్లి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా అల్గునూర్ చౌరస్తాలో, నుస్తులాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే ను భారీ గజమాలతో స్వాగతం పలికి 58వ జన్మదినం సందర్భంగా 58 కిలోల కేక్ కట్ చేయించారు. అనంతరం ప్రజా భవన్ కార్యాలయం వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికి కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కవ్వంపల్లి అనురాధ ప్రారంభించి ప్రజా నాయకుడి మీద ప్రముఖ గాయకుడు బుర్ర సతీష్ రాసిన పాటను ఆవిష్కరించి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు .ప్రజా నాయకుడి పుట్టినరోజు వేడుకలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నియోజకవర్గ లోని అన్ని మండల కేంద్రాల్లో ,గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

-లేనిపక్షంలో కార్మికులతో కలిసి ఆందోళనలు చేపడుతాం
-టిజిఎల్ బికేఎస్ నేత టి.శ్రీనివాస్

**సూర్య గోదావరిఖని**



సింగరేణి బొగ్గు గని కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఐఎఫ్ టీయు అనుబంధ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు టి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఐఎఫ్ టీయు కార్యాలయంలో టిజిఎల్ బికేఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.చాంద్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సింగరేణి కార్మికులను పూర్తిగా విస్మరించడంతోపాటు, బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పడంలో విఫలం కావడం, కొత్త భూగర్భంలో రాకపోవడంతో ఆ పార్టీని గద్దె దించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కార్మికుల కు ఎన్నో హామీలను ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన సూచించారు. సింగరేణిలో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు సైతం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ఏఐటియుసి, ఐఎన్ టియుసి రెండు సంఘాలు కూడా ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో కార్మిక సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కార్మికుల అపరిష్కృత సమస్యలపై దృష్టి సారించి, కొత్త బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేయాలని శ్రీనివాస్ కోరారు. లేనిపక్షంలో కార్మిక వర్గంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ, ఉపాధ్యక్షులు ఈ.నరేష్, బి.అశోక్, శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎండి.జాఫర్, పి.కిష్టయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రగిరి శంకర్, ఎం.కొమరయ్య, జె.సంతోష్, ఎస్.మల్లేష్, ఎన్.సి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన నాయకులు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, గూడూరు స్వామి రెడ్డి, నేరెళ్ల మహేందర్ గౌడ్, టేకుల శ్రావణ్, కొలిపాక శంకర్, మేకల తిరుపతి, పుష్పలత, గుర్రం హరిబాబు, హరికృష్ణ, ఇప్పలపల్లి చంద్రశేఖర్, లంకదాసరి గంగరాజు, మంద బిక్షపతి, ముక్క మహేందర్, పానుగంటి కిరణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో ముగ్గురు వేములవాడ విద్యార్థులకు

# బ్లాక్ బెల్ట్ ప్రధానం

– తెలంగాణ ఒకినావా స్కూల్ చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్

**సూర్య, వేములవాడ టౌన్**




కరీంనగర్ లో ఇంగ్లీష్ యూనియన్ స్కూల్లో ఆదివారం జరిగిన బ్లాక్ బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ లో రాజన్న సిరి సిల్ల జిల్లా,వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీలో అబ్దుల్ మన్నాన్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో కటాస్,కుమ్మితే, వెపన్స్ శిక్షణ పొందిన కనికరపు రాజశేఖర్( 2 డాన్ ), ప్రతాప రుషిక్ తేజ,గుడిసె విజయ్ కుమార్ చక్కని ప్రతిభను ప్రదర్శించారు. వీరికి తెలంగాణ ఒకినావా స్కూల్ చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్ చేతులమీదుగా బ్లాక్ బెల్ట్ లను, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు.

## కాంట్రాక్టు కార్మికుల

# సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మి కుల సమస్యలు పరిష్కరించాలని బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని గత 25 సంవత్సరాలుగా పోరాడుతున్నారని, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను పట్టించుకునే రాజకీయ పార్టీ లేదని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారం రాకముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీలు మరిచిందని, అందుకే టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుతం ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ మేమేం తక్కువ కాదు అన్నట్టు అధికారంలోకి రాగానే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పి ఇప్పటివరకు వారి సమస్యలు పరిష్కరించకపోవ డం బాధాకరమని అన్నారు. కనీస వేతనాలు, కుటుంబానికి వైద్యం, వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, కాంట్రాక్టు కార్మికులకు కూడా సింగరేణి క్వార్టర్స్ కేటాయించాలని డిమాండ్ చేశారు. నాయకులు శ్రీధర్, శ్రీకాంత్, రాము, సురేష్, సంతు, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర కృషీవలుడు రామోజీ రావుకు ఘన నివాళి

**సూర్య జూలపల్లి**



పత్రిక,టీవీ,సినీ,వ్యాపార రంగా ల్లో విలువలు, క్రమశి క్షణలే ఆస్తిగా నిలిచిన అక్షర కృషీవలు డు రామోజీ గ్రూప్,ఈ నాడు సంస్థల అధినేత చెరుకూ రి రామోజీ రావు మృతికి సంతాపంగా మండల కేంద్రంలో సోమవారం భారాస ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సంకెళ్ల లక్ష్మీ నర్సయ్య ఆధ్వర్యంలో రామోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తీగల అశోక్,రాజేశం,బైర ఎల్లయ్య, చీకట్ల శ్రీకాంత్,స్వామి, ఉప్పుల శ్రీనివాస్,కొమురయ్య, శ్రీధర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పలువురు అధికారులకు పదోన్నతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే పలువు రు అధికారులకు పదోన్నతులు క ల్పించి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ జిఎంలు ఆర్జీ-1 ఏరియాలో పని స్తున్న సోమయాజుల వి రామమూర్తి కి జిఎంగా పదోన్నతి కల్పిస్తు కార్పొరేట్ టెక్నికల్ సర్వీసెస్‌కి, ఆర్జీ-3 ఏరియా ఇంజనీర్ గా పనిచేస్తున్న పాలపర్తి ఏలీషా కి జిఎం గా పదోన్నతి కల్పిస్తూ కార్పొరేట్ స్టోర్స్ కి, డిజిఎంలు శ్రీరాంపూర్ ఏరియా లో పనిచేస్తున్న దాసరి వెంకటేశ్వరరావు ని ఆర్జీ-1 డివిజన్ కు, ఎల్లందు డివిజన్ లోని ఏరియా వర్క్షాపు లో పనిచేస్తున్న వై.విజయ శేఖరబాబు ని ఆర్జీ-3 డివిజన్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## అక్రమంగా తరలిస్తున్న చెరువు మట్టి లారీలు పట్టివేత

**సూర్య పెద్దపల్లి రూరల్**



మంథని మండలం బిట్టుపల్లి చెరు వు నుండి అక్రమంగా మట్టి తరలి స్తున్న లారీలను పెద్దపల్లి మండలం రాఘవపూర్ వద్ద మైనింగ్ , రెవె న్యూ, ఆర్టీవో అధికారులు పట్టుకు న్నారు. అధిక లోడుతో పాటు అను మతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా, నడుస్తున్నాయని గ్రామస్తులు అడ్డుకున్నారు. లారీలను పట్టుకున్న జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ విచారణ జరిపి సరియైన పత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించినట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ నవీన్ రావు తదితరులు ఉన్నారు.

## జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కిష్టంపల్లెకు చెందిన కోసన అనిల్ కు ఇటీవల చేతి విరిగి బాధపడుతుండగా సోమవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. అనంతరం జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలుదాసరి సాయికుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కమాన్ పూర్ మండల మాజీ ఏ.ఎం.సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, బొల్లపల్లి శంకర్ గౌడ్, ఆకుల బాపు, ఎలబోయిన రాంమూర్తి, కోసన మల్లయ్య, సాగర్ల పవన్, చొప్పరి శ్రీను, సాన సురేష్, తోట రాజ్ కుమార్, ఈశ్వర్, రాజు, పవన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంగళవారం పశు వార సంత బంద్

**సూర్య ఎండపల్లి**

మండలం లోని రాజారాంపల్లి గ్రామంలో ప్రతి మంగళ వారం నిర్వహించే పశు వార సంతను ,శాంతి భద్రతల దృష్ట్యా నేడు మంగళవారం నిర్వహించడం లేదనీ తిరిగి వచ్చే మంగళ వారం యదావిధిగా జరుప బడుతుందని, మండల ప్రజలు వ్యాపారస్తులు, రైతులు నిర్వాహక కమిటీ సభ్యులు,గమనించి సహకరించగలరని ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

## మిషన్ భగీరథ ఇంటింటి సర్వే

**సూర్య ఇబ్రహీంపట్నం**

మిషన్ భగీరథ ద్వారా సరఫరా జరుగుతున్న నీటిపై అధికారులు ఇంటింటా సర్వే నిర్వహించారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలలో సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ వాటర్ వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా ఎన్ని లీటర్లు సరఫరా జరుగుతున్నవి అనే వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కారో బార్లు వివోఏలు అంగన్వాడి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కళాకారుడు మారం పుట్టినరోజు

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ,జిల్లా సమాఖ్య కళా సంస్థల అధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని కార్యాలయంలో జానపద కళాకారుడు మా రం ప్రవీణ్ కుమార్ (పప్పీ) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచి, పప్పీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, కళారంగంలో మరిన్ని ప్రతిభా పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్ల పోశెట్టి, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్,కార్యదర్శి వారాల దేవయ్య, వేములవాడ నృత్య కళానికేతన్ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ, రాజేశం,తదితర కళాకారులు పాల్గొన్నారు.

# సోమారపు అరుణ్ కుమార్-లావణ్య ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య-గోదావరిఖని:**

అంత్యోదయ స్ఫూర్తితో మూడోసారి భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భం, కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రమాణస్వీకారం చేయడాన్ని హర్షిస్తూ బిజెపి పార్టీ నాయకులు సోమారపు అరుణ్ కుమార్-లావణ్య ఇక్కడి ప్రధాన చౌరస్తాలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మరో మారు ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడోసారి ముచ్చటగా ఎన్నిక కావడం పట్ల దేశ ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో



బిజెపి పార్టీ నుండి ఎనిమిది మంది ఎంపీలు గెలవడం శుభసూచకమని, ప్రజలు బిజెపి పక్షాన ఉన్నారని, ఇండియా కూటమి విఫలం అయిందని అన్నారు. ప్రజల బలమైన నాయకులు మోడీ అని పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గోమసే శ్రీనివాస్ కు 3,44,223 ఓట్లు వేసి నైతికంగా ప్రజలు బిజెపికి గెలిపించారని అన్నారు. బిజెపికి అండగా నిలిచిన ఓటర్లకు, పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో ఓటు బ్యాంకు ను పెంచిన బీజేపీ కార్యకర్తలకు అరుణ్ కుమార్-లావణ్య అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎయిర్ టెల్ సునీల్, గాదె సురేందర్, మింగాని అశోక్, సతీష్ యాదవ్, బండారి శ్యామ్, జనగామ కృష్ణ, కాదాసి శంకర్, శివకుమార్, గాలిపెల్లి సంపత్, సహారా సతీష్, మేడి రాజు, సంపంగి శ్రీనివాస్, కుమారస్వామి, అన్వేష్ కుమార్, మాతంగి వరుణ్, శ్యామ్ రాజ్, అరవింద్ యాదవ్, తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకొండి...

**- గంభీరావుపేట ఎస్సై బి. రామ్మోహన్..**

**సూర్య గంభీరావుపేట**




డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు విలాసాలకు అలవాటైన యువత దృష్టి మళ్లించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అంది పుచ్చుకోవడానికి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఎస్ఐ బి.రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ నెల 13 గురువారం సిరిసిల్ల పట్టణ పరిధిలోని కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాలులో సుమారు 60 కి పైగా కంపెనీల సహాయంతో 1000 కి పైగా ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ ఆపైన చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వికసించిన విద్యా కుసుమం

**- లిష్మితను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**- న్యాయవాది : బొడ్డు గంగరాజు**

**సూర్య, వేములవాడ రూరల్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని నమిలిగుండుపల్లి గ్రామానికి చెందిన కల్లెపల్లి లిష్మిత ఆదివారం విడుదలైన జేఈఈ (ఐఐటి)అడ్వాన్స్ ఫలితాలలో ఓపెన్ కేటగిరీలో ఉత్తమ ర్యాంక్ సాధించిన నేపథ్యంలో న్యాయవాది బొడ్డు గంగరాజు ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు లిష్మితను సన్మానించి,అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది గంగరాజు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన కల్లెపల్లి లిష్మిత తండ్రి ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ తన కూతురికి ఉన్నత విద్యను అందించాలనే ఆకాంక్షతో ఎన్ని కష్టాలు వచ్చినా, పట్టువదలని విక్రమార్కుడిలా తన కూతురు పలువురికి ఆదర్శంగా, స్ఫూర్తిగా ఉండాలని చదివించారు. తన తండ్రి శ్రమకు తగ్గట్టుగా లిష్మిత జేఈఈ (ఐఐటి) అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ర్యాంక్ సాధించి యువతకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని అన్నారు. లిష్మిత బాల్యం నుండి చదువులో ఎప్పుడూ ముందంజలో ఉంటూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తుంది. తన ప్రాథమిక విద్య 5 వ తరగతి నుండి 10 వతరగతి వరకు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల (వేములవాడ)లో, ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ తో తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల కళాశాల (మిట్టపల్లి) సిద్దిపేట జిల్లాలో పూర్తిచేసి కళాశాలలో రెండవ ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి జేఈఈ ఐఐటి అడ్వాన్స్- 2024 వెలువడిన ఫలితాలలో ఉత్తమ ర్యాంకు పొంది యువతకు ఆదర్శంగా నిలిచిందని, భవిష్యత్ లో ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దేవయ్య, రోమాల రవి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామికి "కమలా"భిషేకం

**- మోసపూరిత కాంగ్రెస్ హామీలను ప్రజలు తిరస్కరించారు.**

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

**సూర్య మల్యాల**

పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో కొండగట్టు పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బిజెపి నాయకులు స్వామివారికి 241 కమలం పూలతో అభిషేకం చేసి తలనీలాలు సమర్పించారు. 60 ఏళ్ళు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ చరిత్రను తిరగరాసి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం మాట్లాడుతూ కరీంనగర్ సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కిషన్ రెడ్డి మోడీ మంత్రివర్గంలో చోటు దక్కడం తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి బలం పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు దేశం కోసం ధర్మం కోసం నరేంద్ర మోడీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని అన్ని రంగాల్లో దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు శక్తిని ఇవ్వాలని ఆంజనేయ స్వామిని వేడుకలుకున్నట్టు తెలిపారు. 500 ఏళ్ల నుండి వివాదాస్పదమైన అయోధ్య రామాల యాన్ని నిర్మించిన మోడీ కలియుగ ఆంజనేయుడు అని వారికి కొండ గట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలి పారు. బీజేపీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు దక్కుతుందని అందుకు ఉదాహరణ ఒక చాయ్ వాలాను మూడోసారి ప్రధానిని ఒక కార్పొరేటర్ ను కేంద్ర మంత్రిని చేయడం ఒక్క బీజేపీకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం. బల్వంతపు ఎంపీటీసీ సంఘని రవి. కర్బూజ చక్రం గౌడ్. నక్క ఆనందం. కోన శ్రీనివాస్. పోరండ్ల మహేష్. సంకుర్తి వేణు. సత్యం. నరేందర్. మహిపాల్ రెడ్డి. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## కవ్వంపల్లి జన్మదినం సంధర్బంగా దర్గాలో ప్రార్థన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మానకొండూరు శాసనసభ్యులు,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా షేర్ అలీ బాబా దర్గా లో చాదర్ సమర్పించి దువ చేయడం జరిగింది. లైక్ ఖాద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని మంచి ఆరోగ్యం గా ఉండాలని దువా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మైనార్టీ చైర్మన్ ఎండి తాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖలీముద్దీన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దర్గా అధ్యక్షులు వాజీద్ భాయ్ పాల్గొనడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీఎస్ యూ ఈ ఈ యూ అధ్యక్షులు

**- కర్ణాల అనిల్ కుమార్**

**సూర్య, వేములవాడ**



తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు కర్ణాల అనిల్ కుమార్ సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ప్రసాదం అందించారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి కార్పొరేటర్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,పార్లమెంట్ సభ్యు లు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి కార్పొరే టర్లు సోమవారం ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కరీంనగర్ పట్టణ (1) ఇన్చార్జి , కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ , పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్ , చొప్పర్ వేణు తదితరులు ఉన్నారు.

## బస్టాండ్లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించండి

**- రీజనల్ మేనేజర్‌తో అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ నేతల**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు ఎదు ర్కొంటున్న సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ సోమవారం అఖిల భారతీ య గ్రాహక్ పంచాయత్ కరీంనగర్ జిల్లా శాఖ నేత లు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ రీజనల్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా బస్ స్టేషన్ ఆవరణలో ఉండేటువంటి దుకాణంలలో నాణ్యత లోపించిన తినుబందదారాలు, ఎంఆర్ పి కన్న అధిక ధరలకు వస్తువులు అమ్మడం,పరిశుభ్రత వంటి సమస్యలపైన దృష్టి సారించాలని కోరారు. బస్టాండ్ నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని , పలు పరిష్కార మార్గాలను ఆర్ఎంకు సూచించా రు. రీజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి నిబంధనలు ఉల్లంగించిన దుకాణధారులపై తగిన చర్యలు తీకుంటామని , సమస్యలు పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రాహక్ పంచాయతీ సభ్యులు నాగమల్ల సురేష్ , భగవాన్ రెడ్డి,సురభి శ్రీధర్, రాపర్తి శ్రీనివాస్, దండే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఎల్ఏ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

సిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ హైమద్ అలి ఆధ్వర్యంలో మానకొం డూరు శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నగరంలోని ఎస్.ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి పిసిసి కార్యవర్గ సభ్యులు వైద్యుల అంజన్ కుమార్, రహమత్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హాజీ తదితరులు హాజరై కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్ షాహిద్ కొండ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. కరీంనగర్‌లో తెలంగాణ చౌక్ లో బీసీ సంక్షేమ మరియు అనుబం ధ సంఘాల నేతలు జాజుల జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ ల సమస్యపై నిరంతరం పోరాటం చేస్తున్నారని తన పోరాటాల వలన బీసీ విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఇట్టి వసతి గృహాల్లో సన్న బియ్యం తో భోజనం పెడుతున్నారని తెలిపారు. బీసీ కులగనన చేయాలని చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ఏర్పాటుకు పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి.ఎస్ ఆనంద్,జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు రాచమల్ల రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారాజు రాకేష్ చారి , యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ ,విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.